# బాలికల రక్షణే షీ టీమ్ లక్ష్యం : శ్రీరాములు

**మర్కుక్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**
బాలికల భద్రతే షీ టీం లక్ష్యమని షీటీమ్ ఇంచార్జ్ శ్రీరాములు తెలిపారు. శనివారం పాములపర్తి జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో మర్కుక్ ఎస్ఐ దామోదర్, షీటీం ఇంచార్జ్ శ్రీరాములు ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆకతాయిలు బాలికలను ఇబ్బందులకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడినా వెంటనే డయల్ 100కు సమా చారం ఇవ్వాలని సూచించారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనతో చదువుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని, క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ లతీసైదా, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# హోటల్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-మున్సిపల్ కమిషనర్ సూచన**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మున్సి పాలిటీ పరిధిలోని హోటల్‌లలో భోజనాలు నాణ్యత పరిమాణాలు పాటిం చేలా, హోటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. శనివారం మున్సిపల్ కమిషన్ అధ్యక్షతన మున్సిపల్ మేనేజర్ వెంకట శివయ్య, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌లు మున్సిపల్ పరిధిలోని హోటళ్ల యజమానులతో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు, జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హోటల్ నుంచి వెలువడే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తలను వేరు వేరుగా చేసి దబ్బాలలో వేసి వాహనాలకు అందచేయాలన్నారు. ఆహార విషయంలో విధిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన హోటల్‌లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా హోటల్‌ల యజమానులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

## కొత్త డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలి

**-సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయంలో ఎటువంటి రాజీపడకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ శివారులో గల పాతూరులో మహాత్మ జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ మనుచౌదరి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 484 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని, గురుకులానికి కావాల్సిన సౌకర్యాల గురించి అడగగా ఇడ్లీ పాత్రలు, వంట సామాగ్రి, డార్మెటరీలో విండోస్ డోర్స్ మరమ్మతు ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే అన్ని సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని, సామాగ్రి దొరకలేదని సాకులు చెబితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టోర్ రూమ్‌లో కాలంచెల్లిన వస్తువులు వాడకూడదని సూచించారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్టుపై పట్టుండాలని, ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలని, తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే ప్రతి ఒక్కరు అలవాటుపడతారన్నారు. త్వరలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని, అందరూ బాగా చదవాలని, సమయాన్ని వృధా చేయవద్దని సూచించారు. వారివెంట తహసీల్దార్ శ్రావణ్, ఎంపిడిఓ, గురుకుల సిబ్బంది ఉన్నారు.

## కౌడిపల్లి పిహెచ్‌సిలో సేవలు సూపర్

**సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**కౌడిపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కౌడిపల్లి పిహెచ్‌సిలో వైద్య సేవలు సూపర్ అని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అభినందించారు శనివారం ఆయన పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికను రోగుల గదులను మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిహెచ్‌సిలో సేవలు సిబ్బంది సమయపాలన గతంలో కంటే మెరుగుగా ఉందని అన్నారు. రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మెదులుతూ ఉత్తమ సేవలను అందిస్తున్నారని ఆయన చెప్పారు. మార్చి చివరినాటికి పిహెచ్‌సికి నూతన భవనం పూర్తి చేసి వైద్య సేవలకు అందుబాటులో వచ్చే విధంగా చూడాలంటూ గుత్తేదారుకు మౌఖిక ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీకాంత్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రిపై నోరు జారడం సిఎంకు తగదు

**-బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్**



మాట్లాడుతున్న బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవాకులు చవాకులు చేస్తూ మాట్లాడటం తగదని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి గందమల్లే ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రవర్ణ కులానికి చెందిన వ్యక్తి అని, మోదీ కన్వర్టెడ్ బిసిగా పేర్కొనడం తగదన్నారు. భారత ప్రధాన మంత్రిపై రేవంత్‌రెడ్డి తప్పుగా చేసిన వాఖ్యలను బేషరుతుగా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రికి రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పకుంటే బిసిలందరూ రేవంత్‌రెడ్డికి తగు రీతిలో బుద్ధి చెప్పడం తథ్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు శివంగుల నాగరాజ్, ఓబిసి మోర్చా నాయకులు నాయకోటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**కోహెడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** విద్యార్థి దిశ చాలా కీలకమని.. సక్రమమార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి చేరుకుంటారని ఎస్ఐ అభిలాష్ అన్నారు. మండల పరిధిలోని మైసంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్‌టచ్ బాడ్‌టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, నూతన చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అవసరం ఉంటే తప్ప సోషల్ మీడిమమాను వినియోగించొద్దన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకొవొద్దన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సమ్మేష్, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీం బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ప్రశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎస్ఐ అభిలాష్

# బిఆర్‌ఎస్‌నేతల్లో కొరవడిన సయోధ్య!

**మండల నాయకత్వంపై ఫైర్ అవుతున్న పార్టీ కేడర్**



**చిన్నకోడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**
చిన్నకోడూరు మండలం బిఆర్‌ఎస్‌లో గ్రూపు రాజకీయాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. దీంతో మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకుల తీరుపై గ్రామస్థాయి పార్టీ క్యాడర్ తీవ్ర అసహనంతో ఉన్నారు. మండల పరిధిలోని బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల్లో సయోధ్య కుదరకపోవడంతో గ్రామస్థాయిలో ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా వ్యవహారిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో కార్యకర్తలు అయోమయానికి గురువుతున్నారు. గ్రామాల్లో రోజు రోజుకూ గ్రూపు రాజకీయాలు పెరిగిపోతుండడంతో ఎవరికి వారు తమ రాజకీయ పలుకుబడిని ప్రదర్శించుకోవడానికి ఎత్తుగడలు వేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో మంత్రిగా పనిచేసిన తన్నీరు హరీష్‌రావు మండల అభివృద్ధికి, నిరుపేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ క్యాడర్‌ను కాపాడుతూ వచ్చారు. పార్టీ అధికారంలో లేకున్నా ఎమ్మెల్యేగా తన్నీరు హరీష్‌రావు ప్రజల్లో, కార్యకర్తల్లో ఉంటూ ప్రతి నిత్యం బాగోగులు తెలుసుకుంటూ ముందుకు సాగుతుంటే మండలంలోని పార్టీ నాయకులు మాత్రం గ్రూపు రాజకీయాలను పెంచిపోషిస్తున్నట్లు తెలుస్తుంది. హరీష్‌రావు నాయకత్వంలో మండలంలో బిఆర్‌ఎస్‌కు తిరుగులేని క్యాడర్ ఉన్నప్పటికీ నాయకులు కాపాడుకోలేకపోతున్నారని కిందస్థాయి పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకుల తీరుపై ఆగ్రహంతో ఉన్న పలువురు అధికార పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్దమవుతున్నట్లు తెలుస్తుంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన తమకు సరైన గుర్తింపు లభించడం లేదని కింది స్థాయి క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా మండల స్థాయిలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటు కార్యక్రమంలో గ్రామస్థాయి పార్టీ శ్రేణులకు కనీస సమాచారం ఇవ్వకుండా నాయకులు ఇష్టారీతిగా వ్యవహారిస్తున్నారని మండి పడుతున్నారు. గ్రామాల్లోని మాజీ ప్రజాప్రతినిధులకు, పార్టీశ్రేణులకు కనీస గౌరవం ఇవ్వకుండా ఎలాంటి పలుకుబడి లేనివారిని అక్కున్న చేర్చుకుంటూ తమను విస్మరిస్తున్నారని పార్టీ శ్రేణులు వాపోతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతుండడంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే బిఆర్ఎస్‌కు ఇబ్బందులు తప్పేటట్లు లేవని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి హరీష్‌రావు స్పందించి మండలంలోని గ్రూపు తగాదాలకు కళ్లెం వేయకుంటే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని మండలంలో జోరుగా చర్చ సాగుతుంది. మరి హరీష్‌రావు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



బాలుడితో అక్షరాభ్యాసం చేయిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

## బాలుడికి అక్షరాభ్యాసం చేయించిన కెసిఆర్

**ములుగు, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కన్న తల్లిదండ్రులపై ఉంటుందని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తెలిపారు. శనివారం ములుగు మండల పరిధిలోని శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్‌కుమార్ తనయుడికి కెసిఆర్ చేతులమీదుగా అక్షరాభ్యాసం చేయించేందుకు నాలుగు సంవత్సరాలుగా వేచిచూస్తున్న విషయం ములుగు నాయకులు బట్టు అంజిరెడ్డి, జుబేర్‌పాషాలు కెసిఆర్‌కు తెలుపడంతో ఆయన వారిని వెంటనే పిలిపించుకున్నారు. ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌లో కెసిఆర్ బాలునికి పలకపై బలపంతో శ్రీ అనే అక్షరం రాయించి అక్షరాభ్యాసం చేశారని వారు తెలిపారు. కెసిఆర్ లాంటి మహనీయుడు సాధారణమైన జీవితం గడిపే మా కుటుంబానికి ఇంతటి అవకాశం కల్పించినందుకు ఎంతగానో ఆనందంగా ఉందని, ఇది చిరకాలం గుర్తుండిపోయే సందర్భమని బాలుని తండ్రి కొమ్ము నవీన్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మర్కుక్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిని పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి పాండుగౌడ్ శనివారం మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, ఆంజ నేయులు, బోయిని లక్ష్మణ్, బాలస్వామి, స్వామి, నీల పోచయ్య, రాజు ఉన్నారు.



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

## ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

**-మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య**

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్లాస్టిక్ హోల్‌సేల్ మరియు సూపర్‌మార్కెట్ యజమానులతో శనివారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడితే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించినందున అమ్మకందారులు, కొనుగోలుదారులు, వినియోగదారులు ప్లాస్టిక్ వస్తువులను వాడినా, కొనుగోలు చేసినా, వినియోగించినా, నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ఇదివరకే సింగిల్ యూస్ ప్లాస్టిక్‌పై 20 వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించామని, పట్టణ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి జ్యూట్ బ్యాగులను లేదా నాన్ ఓవెన్ బ్యాగులను వాడాలని, తద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ఇకనుంచి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా ప్లాస్టిక్ అమ్మకాలు, కొనుగోలు జరుపవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ములుగు, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని బండనర్సంపల్లి గ్రామంలోని వ్యవసాయ ఫీడర్ 11 కెవి లైన్ మరమ్మతు కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ పి.శ్రీనివాస్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ ఆరోపణల్లో నిజం లేదు

**రైతుల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధం... టేక్మాల్ పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి**



మాట్లాడుతున్నబిఆర్‌ఎస్ నాయకులు

**టేక్మాల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నట్లు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని, తనపై చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నవేనని టేక్మాల్ పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్‌రెడ్డి అన్నారు. శనివారం టేక్మాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నట్లు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ.11,46,325 అవినీతి జరిగినట్లుగా చెప్పిందాంట్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. సొసైటీకి సంబంధించిన పాత గోదాం రిపేరు, ప్రహరీగోడ నిర్మాణం, సీసీ, నీటి సౌకర్యం కోసం వేసిన బోరు ఖర్చులను కొత్తగా నిర్మించిన భవనానికిసంబంధించిన బిల్లులో విచారణ అధికారులు చూపడం వల్లే ఈ తేడా ఉందన్నారు. 2019లో పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం తీర్మానం చేయడం జరిగిందని, 2020లో బంకు ప్రారంభించినట్లు చెప్పారు. పెట్రోల్‌బంకు నిర్మాణానికి అయిన ఖర్చును ఎంబి ప్రకారమే బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే బంకు నిర్మాణం పూర్తి చేసి, పెట్రోల్ తెచ్చినప్పటికీ అమ్మకానికి అనుమతికి 18 నెలలు ఆలస్యం కావడం, అదే సమయంలో పెట్రోల్ ధర తగ్గడంవల్ల వ్యత్యాసం వచ్చిందన్నారు. పెట్రోల్ బంకు నిర్వహణ అధికారులకు సంబంధించినది. పెట్రోలు ఎంత కొనుగోలు చేశారు, ఎంత అమ్మకం జరిగింది, మిగులు ఉన్న పెట్రోల్ ఎంతా అనేది పూర్తిగా లెక్కలు చూడకుండానే రుణాలు ఇచ్చినప్పుడు రైతుల నుంచి షేర్ అమోంట్ తీసుకునేది బ్యాంకు. దీనికి చైర్మన్‌కు ఏం సంబంధం లేదు. రైతుల నుంచి 10 శాతం కంటే ఎక్కువగా షేర్ అమోంట్ తీసుకుంటున్న విషయం నాకు తెలియదన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ఆరోపణలు తప్ప ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో కనిపించని అవినీతి, బిఆర్‌ఎస్‌లో చేరాక, అదీ కాంగ్రెస్ అధికారంలోకివచ్చాక గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. రైతుల సమక్షంలో బహిరంగ సమావేశం నిర్వహించి అవినీతిపై చర్చిద్దామని అందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. విచారణ పూర్తి స్థాయిలో లేదని, అసంపూర్తిగా ఉందన్నారు. జిల్లాలోని సొసైటీలన్ని రూ.5 లక్షల వ్యయంతో భవనం కడితే గతంలో ఉన్న సొసైటీ ఛైర్మన్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూ.6.32లక్షల వ్యయంతో భవనం కట్టారని చెప్పారు. జిల్లాలో అంతట రూ.5లక్షలు ఐతే టేక్మాల్‌లో మాత్రం రూ.6.32లక్షలు తీసుకున్నవాళ్ల అవినీతి గురించి మాట్లాడటమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించినట్లుగా విచారణ ఉందని బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప అన్నారు. పొంతన లేదని విధంగా ఉన్న రికవరీ ఉత్తర్వులే ఇందుకు నిదర్శనమన్నారు. సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు సలీం, సిద్దయ్య, రవి, సుధాకర్, పులి మల్లేష్, సాయిలు, కిషన్, భాస్కర్, మాణిక్యం, శ్రీనివాస్, ఈశ్వరప్ప సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

## మానవతావాది సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్

**ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి**

**నర్సాపూర్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** గిరిజనాభివృద్ధికి కృషి చేసిన మహోన్నత మానవతావాది సంత్ శ్రీసేవాలాల్ మహారాజని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రోడ్డులోని సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని వాహనంపై అలంకరించి నర్సాపూర్ చౌరస్తా నుండి సేవాలాల్ ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంవద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీతరెడ్డి హాజరై మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని గిరిజనులు అందరు కలిసి జరుపుకోవడం శుభపరిణామన్నారు సంత్ శ్రీ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్‌గుప్తా 11 వేల ఇటుక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి బాబ్యా నాయక్, మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మన్సూర్, సత్యం గౌడ్, శ్రీశైలం యాదవ్, బంజారా నాయకులు సామాన్య నాయక్, గణేష్, చత్రు నాయక్, రామచందర్ నాయక్, రమేష్ నాయక్, ఎంఈఓ బుచ్యా నాయక్, తారా సింగ్, బాలరాజ్, చెన్న నాయక్, శ్రీనివాస్ జా దవ్ , బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు

**శ్రీసంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి కృషి చేస్తా...**



సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతరెడ్డి, నాయకులు

**శివ్వంపేట, ఫిబ్రవరి 15(ప్రభాతవార్త) :** అందరి ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు. శనివారం శివ్వంపేటలో శ్రీసంత్ సేవలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు అంకితమైన మహనీయుడన్నారు. శివ్వంపేటలో సేవాలాల్ గుడి నిర్మాణానికి అధికారులతో మాట్లాడి స్థలాన్ని అందించే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగేశ్వరరావు, నాయకులు యాద గౌడ్, హనుమంత్ రెడ్డి, బాసంపల్లి రామా గౌడ్, మాజీ సర్పంచులు చంద్రకళ శ్రీశైలం, బాలమణి నరేందర్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడి మృతి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి అంబాజీపేట గ్రామ శివారులో శనివారం జరిగింది. ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం... చందాపూర్ గ్రామానికి చెందిన రాజు(35) శుక్రవారం ఉదయం కూలిపనికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లాడు. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా అతని ఆచూకీ లభించలేదు. అంబాజీపేట శివారులోని వరి పొలంలో బోర్లాపడి ఓ యువకుడు మృతి చెందినట్లు రైతులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి వెళ్లి మృత దేహాన్ని పరిశీలించి రాజుగా నిర్ధారించారు. మృతుని భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పార్క్ చేసిన బైక్ చోరీ

**శివ్వంపేట, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** పొలం పక్కన పార్క్ చేసిన బైక్ చోరీ జరిగిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మధుకర్‌రెడ్డి కథనం ప్రకారం మండలంలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన గొల్ల రాములు బంధువుల బైకు వ్యవసాయ పొలానికి వెళ్లేందుకు తీసుకొని రాగా పొలంపక్కనే ఆపి పార్క్‌చేసి పొలంలో పని ముగించుకొని తిరిగివచ్చి చూసేసరికి బైకు కనిపించకపోవడంతో చుట్టుపక్కన వెతికాడు కనిపించలేదు ఈ విషయంపై గొల్ల రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## మ్యాట్రిమోని పేరుతో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**చేర్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మ్యాట్రీమోని పేరుతో అమ్మాయిలతో పరిచయం పెంచుకుని డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న వ్యక్తిని చేర్యాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం సిఐ శ్రీను నిందితుడి వివరాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా బేతంచెర్లకు చెందిన గుమ్మన వివేకానందరెడ్డి చేర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ అమ్మాయికి మ్యాట్రీమోనీ పేరుతో ఓ లింక్‌ను పంపించి ఆ అమ్మాయిని పరిచయం చేసుకుని పెళ్లి చేసుకుంటానని నమ్మించి విడతల వారిగా రూ.5,50,000/-తీసుకుని తర్వాత సెల్‌ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసుకున్నాడని ఆ అమ్మాయి చేర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని పరిశోధన చేసి నిందితుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అంతేకాకుండా ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో మరికొంత మంది అమ్మాయిల వద్ద నుండి బడ్బులు తీసుకుని మోసం చేసినట్లు విచారణలో తెలినట్లు వారు తెలిపారు. చేర్యాల ఎఎస్సై నవీన్, కానిస్టేబుల్లు కర్ణాకర్, హనుమంతు ఉన్నారు.




నిందితుడి వివరాలు తెలుపుతున్న ఏఎస్సై నవీన్, కానిస్టేబుళ్లు



పూజలు నిర్వహిస్తున్న గిరిజన నాయకులు

## సామాజిక సంఘ సంస్కర్త సేవాలాల్

### గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమాసాహెబ్

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** సామాజిక సంఘ సంస్కర్త సంత్ సేవాలాల్ మహరాజ్ అని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమాసాహెబ్ అన్నారు. శనివారం మండలంలోని వంగరామయ్యపల్లి పరిధిలోని పుల్‌నాయక్‌తండాలో సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గిరిజనులు సంచార జీవనం కాకుండా స్థిర నివాసం ఏర్పరచుకుని అభివృద్ధిలో ముందుకు వేళ్లే విధంగా కృషి చేసిన మహానుబావుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, సంఘం నాయకులు శ్రీనివాస్, మోహన్, అనిల్, ఉమానాయక్, రవీందర్, లక్పతి, భీమానాయక్, ప్రశాంత్,సక్రు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల అందజేత



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** జాతీయ సైన్స్ ఫెయిర్ 2025 ఫిబ్రవరి 28ని పురస్కరించుకుని పట్టణంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల)లో శనివారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం శ్రీనివాస్, వెంకన్న, ప్రియంవద, జహీర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ దృశ్యం

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** చిన్నకోడూరు లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా జంగిటి శ్రీనివాస్, అధ్యక్షుడిగా కుండే తిరుపతి, ఉపాధ్యక్షుడిగా బంక చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా పిట్ల పోచయ్య, సహాయ కార్యదర్శిగా గుండు వెంకటేష్, కోశాధికారిగా కోనేటి కర్ణాకర్, సహాయ కోశాధికారిగా సుధాకర్, సలహాదారులుగా వేములవాట చందు, ఒగ్గు రమేష్, కన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రొంపల్లి రాజు, ఎలుక అరుణ్‌కుమార్, కోనేటి రాజు,తంబలి సంతోష్, ఎదుల దేవేందర్‌రెడ్డి, శనిగరం వెంకట్, వనం కనకరాజు, సమన్వయకర్తలుగా కోనేటి మహేష్, మదూరి రాజు, ఎలుక నాగరాజులను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కెసిఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

### -ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మొక్కలు నాటుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** ఈనెల 17న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని జోగినపల్లి సంతోష్‌కుమార్ ఏర్పాటుచేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వృక్షార్చనలో భాగంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తొలి తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపాడన్నారు. ప్రతి తెలంగాణ బిడ్డకు అభివృద్ధి సంక్షేమాన్ని నేరుగా అందించిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉంటూ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, దేవి రవీందర్, నవాజ్‌మీరా, బెండె మధు, ఊడెం కృష్ణారెడ్డి, రాంచంద్రం, ఎల్లయ్య, జాఫర్‌ఖాన్, లతా రమేష్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, మర్కంటి కనకయ్య, గుంటుకు రాజు, అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉమర్, పాల రమేష్‌గౌడ్, అహ్మద్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు తీసుకున్నా, విక్రయించినా చర్యలు : ఎస్ఐ

**ములుగు, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** మాదకద్రవ్యాలు సేవించిన, విక్రయిం చిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. సిపి అనురాధ ఆదేశానుసారం డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు శనివారం మండల కేంద్రమైన ములుగు, వంటిమామిడి, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ బహిలంపూర్, మామిడ్యాల గ్రామాల్లో పోలీసులు, నార్కోటిక్ డాగ్స్ (జాగిలాల)తో పాన్‌షాపులు, కిరాణా దుకాణాలలో, అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ తనిఖీలో ఎలాంటి మాదక ద్రవ్యాలు లభించలేదని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయించినా, సేవించినా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించేవారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత మాదకద్రవ్యాల భారిన పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఆయన సూచించారు.



ములుగులో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం



కామారెడ్డి తండాలో గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్



చిట్కుల్‌లో సేవాలాల్‌కు నివాళులర్పిస్తున్న నీలం మధు ముదిరాజ్



అల్లాదుర్గంలో సేవాలాల్ జయంతి వేడుకలను జరుపుకుంటున్న గిరిజనులు



గజ్వేల్‌లో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సిఐ, తహసీల్దార్



గజ్వేల్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సర్దార్‌ఖాన్



అక్కన్నపేటలో సేవాలాల్ జయంతి వేడుకల దృశ్యం

# సంత్ సేవాలాల్ జీవితం మహోన్నతం

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్‌లో బంజారాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, సిఐ సైదా, ఆర్ఐ కృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతి ఉన్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయులు సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మహిళలు బంజారా వేషధారణలో నృత్యం, కోలాటం ఆడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహారెడ్డి, జంగం రమేష్‌గౌడ్, చెప్యాల రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు అజ్గర్, ప్రమోద్, అంజి, డప్పు గణేష్, లష్కర్ సత్తయ్య, మహేందర్, తిరుపతి, మోతిలాల్, వసంతరావు, జయేందర్, జయరాం, శత్రు, రాజు, నరేందర్, రమేష్, కత్తర్‌సింగ్, శ్రీను, కూరాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** సంత్ సేవాలాల్ మహారాజ్ మూఢనమ్మకాలు, హింస, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలను చైతన్యం చేసినట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ఏటిగడ్డ కిష్టాపూర్‌లో బంజారాలు నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహారెడ్డి, జంగం రమేష్‌గౌడ్, చెప్యాల రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు అజ్గర్, ప్రమోద్, అంజి, డప్పు గణేష్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

**అక్కన్నపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన నాయకులు దరావత్ తిరుపతి నాయక్ అన్నారు. శనివారం సేవాలాల్ 286వ జయంతిఉత్సవాలను మండల కేంద్రంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంతకుముందు యువకులతో కలసి పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రవీందర్, అర్జున్, భాస్కర్‌నాయక్, తిరుపతి నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని సేవాలాల్ జగదాంబమాత ఆలయం వద్ద మహాభోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన మహిళలు సాంప్రదాయ దస్తులు ధరించి చేసిన నృత్యాలు, నిర్వహించిన భారీ ర్యాలీ, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డిజెసౌండ్ మధ్య యువకులు వేసిన స్టెప్పులు చూపరులను కనువిందు చేశాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంజిత్ నాయక్, రాథోడ్ సోనీ శివరాం, జైపాల్ నాయక్, రంజిత్‌కుమార్, రాజు, రాథోడ్ కృష్ణమూర్తి, తండా నాయకులు రాములునాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప మహనీయుడని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శనివారం మండల పరిధి కామారం తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బంజారా సోదరులతో కలిసి నృత్యం చేశారు. సమాజంలో ఎన్నో అవరోధాలను అధిగమించి సంఘసంస్కర్తగా పని చేసిన సేవాలాల్‌మహారాజ్ ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఖాజాపూర్‌తండా, ప్యాటగడ్డ, జంగరాయితండాలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు. గ్రామాలలో సేవాలాల్ చిత్రపటాన్ని, బోనాలను ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మోహన్ నాయక్, శివనాయక్, గోపాల్‌రెడ్డి, ఆయా తండాల ప్రజలు పాల్గొన్నారు.

**చిట్కుల్‌లో...**

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** బంజారాల సంఘ సంస్కర్తగా, ఆధ్యాత్మిక గురువుగా, ప్రకృతి ప్రేమికుడిగా బంజారాల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధుముదిరాజ్ అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడి చిత్రపటానికి చిట్కుల్ లోని ఆయన నివాసంలో పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సంత్ సేవాలాల్ చేసిన కృషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు.

## ఘనంగా సంగారెడ్డిలో 'నీ గానమే నా ప్రాణం'

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో నిఘాలమి నా ప్రాణం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు రాజు దేశ్పాండే, శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటల పాటు నిరంతర అఖండ నామ భజన కార్యక్రమాన్ని జరిపించారు. రాత్రి ఆలయంలో అష్టాదశ సోపాన మహా పడిపూజ కార్యక్రమాన్ని శబరిమల్లో జరిగే విధంగా తాంత్రిక రీతిలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కొక్కొండ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, కోశాధికారి సాగర్, ఉపాధ్యక్షులు జనప్రియరాజు, శేషగిరిరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాల్, పట్టణ గురుస్వామి జయప్రకాశ్ పాల్గొన్నారు.

## ప్రజాసేవ దేవుడు ఇచ్చిన వరం : మాజీ కౌన్సిలర్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ప్రజలకు సేవచేయడం దేవుడిచ్చిన వరంగా భావించాలని 15వవార్డు మాజీ కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలు ఎంచుకున్న తరువాత ఆబాధ్యత మరింత పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. 15వవార్డ్ కౌన్సిలర్‌గా పదవీకాలం ముగిసిన సందర్భంగా శివాలయం నగర్‌కాలనీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం మాజీకౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అతని సతీమణి శోభతో కలిసి కాలనీవాసుల నుండి ఘనసన్మానం పొందారు. పురాతనశివాలయంలో లక్ష్మణ్ దంపతు లకు పూలమాలలు, శాలువాలువేసి సత్కరించి కాలనీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ పలువురు కొనియాడారు. ఈసందర్భంగా జరిగిన అభినందన సభలో లక్ష్మణ్ మాట్లాడు తూ 15వవార్డు అభివృద్ధికోసం నిరంతరం కృషి చేశానని, అవరోధాలు ఎదురైనా బాధ్యతతో వాటినిదాటి ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించానని తెలిపారు. ప్రజాసమస్యలు పరి ష్కారం కావాలంటే ప్రజల సహకారం తప్పకుండా ఉండాలని, అది శివాలయంకాలనీ వాసులు నిరూ పించి ఎల్లవేళలా నాకు సహకారం అందించారని లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. పదవితో సంబంధంలేకుండా భవిష్యత్తులో ప్రజాసేవను నిస్వార్థంతో కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కౌన్సిలర్‌గా ఐదేళ్ల కాలపరిమితిలో శివాలయంకాలనీలో అనేక సమస్యలకు పరిష్కారం చూపానని లక్ష్మణ్ వివరించారు. ముఖ్యంగా పారి శుధ్యం, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధిలైట్ల అమరిక, మరమ్మత్తులు, అవసరమైన చోట కొత్త విద్యుత్తు స్తంభాలు, త్రాగునీటి పైప్‌లైన్ల ఏర్పా టుతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు ఇప్పించినట్టు లక్ష్మణ్ తెలిపారు.

## మహాత్మ జ్యోతి బాపూలే కళాశాలలో ఐ-ల్యాబ్ ప్రారంభం

**వర్గల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** వర్గల్ మండల పరిధిలోని మహాత్మ జ్యోతి బాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఎంజెపి సంస్థల అధికారి బి.సైదులు, స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, సీఈఓ శైల తల్లూరి చేతుల మీదుగా ఐ-ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళకి ఆర్థిక స్వాతంత్రం ఉండాలని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని పేర్కొన్నారు. కళాశాలలో కంప్యూటర్ మరియు రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు వచ్చే నెలలో జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఆర్‌సివో గౌతమ్‌కుమార్, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గడ్డం భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**షాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** షాబాద్ మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంటవరకు విద్యుత్‌సరఫరా ఉండదని ఏఈ కోటేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమతులకారణంగా షాబాద్, నరేడ్లగూడ, కుమ్మరిగూడ, నాగరకుంట, మాచన్పల్లి, పోలారం, గోపిగడ్డ, సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ, కేశవగూడ, ముద్దెంగూడ, చర్లగూడ, ఆస్పల్లిగూడ, ఎల్లోంచగూడా, మరియాపూర్, శేరిగూడ గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.

## కంటోన్మెంట్‌కు ప్రభుత్వం అన్యాయం చేస్తోంది : రామక్రిష్ణ

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసస్తుందని బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ ఆరోపించారు. శనివారం మహేంద్రహిల్స్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్.కె. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కం టోనె మ్మంట్ బోర్డుకు రావాల్సిన టీపిటీ బకాయిల కోసం కోర్టుకు వెళ్తేనే తప్పా నిధులురాని పరిస్థితి దాపురించిందన్నారు. కంటోన్మెంట్ బోర్డుకు ఇవ్వాల్సిన రూ.120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బోర్డు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే తాము కొబ్బరికాయలు కొడుతున్నారని అంటున్నారని, మాకు ఉన్న పరప తితోనే బిజెపి సాధించిన డబ్బులతో మేము కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో ఎక్కడా అభివృద్ధి చేపట్టారో చూపించాలని ప్రశ్నించారు. అవగాహన లేకుండా మాట్లాడడం సరైంది కాదన్నారు. కేంద్రం ఇచ్చే నిధులకు డిఫెన్స్ నుంచి వచ్చే నిధులకు తేడా తెలియని ఎమ్మెల్యే మాపై అవాక్కులు, చెవాక్కులు పేల్చడం సరైంది కాదన్నారు.

### పరిశోధన, ఆవిష్కరణలను పెంపొందించేందుకు

## పరిశ్రమలతో 'గీతం' అవగాహన

**పటాన్ చెరు, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** ఫార్మాస్యూటికల్స్, కెమికల్ సైన్సెస్ రంగాలలో అధునాతన పరిశోధన, ఆవిష్కరణలను పెంపొందించే దిశగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం యత్నిస్తోంది. ఇందులో భాగంగా నాలుగు దేశ, విదేశీ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇండియా చైనాలో ఉన్న శరణ్ కెమికల్ టెక్నాలజీ, ఇన్నాచురా సైంటిఫిక్, విజయ్ రేఖ లైఫ్ సైన్సెస్, రికీ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో ఈమేరకు అవగాహన కుదుర్చుకుని, ఒప్పందాలపై విడివిడిగా సంతకాలు చేసింది. ఔషధ ఆవిష్కరణ, నూతన సూత్రీకరణ (ఫార్ములేషన్) అభివృద్ధి, రసాయన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించి, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో మార్గదర్శక పరిశోధనలకు కొత్తఅంశాలను సృష్టించడం ఈ సహకారం లక్ష్యం. ఈ భాగ స్వామ్యంకింద, గీతంలోని మౌలిక సదుపాయాలు, గ్రంథాలయంవంటి సౌకర్యాలను పరిశ్రమ నిపుణులు వినియోగించుకోవచ్చు. అలాగే జ్ఞాన మార్పిడిని మెరుగుపరచడానికి వర్క్‌షాపులు, సెమినార్లు, ఆతిథ్య ఉపన్యాసాలను పరిశ్రమ వర్గాల చేయూతతో ఏర్పాటు చేస్తారు. దీనికి అదనంగా, పరిశ్రమ భాగస్వాముల పరిశోధన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి పరీక్ష, విశ్లేషణ, సాంకేతిక సంప్రదింపుల వంటి సేవలను గీతం అందిస్తుంది. ఔషధ ఆవిష్క రణ, అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు విభిన్న ఔషధ లక్షణాలతో కూడిన నూతన సూత్రీకరణల పరిశోధన, అభివృద్ధిపై కలిసి పని చేయడానికి విద్యా, పరిశ్రమ వర్గాలు రెండూ అంగీకరించాయి. ఉభయులూ సంయుక్తంగా పరిశోధన ప్రతిపాదనలను సమ ర్పించి, ఆయా సంస్థల నుంచి అదనపు నిధులను పొందేందుకు, పరిశోధన చొరవలను మరింత బలోపేతం చేయడానికి ఈ ఎంవోయూ ఉపకరించ నుంది. నైపుణ్యం,



అవగాహన కుదుర్చుకుని, ఒప్పందాలు చేసుకున్న డీమ్డ్ విశ్వవిద్యాలయం

సాంకేతిక వనరుల మార్పిడి, ఆచరణాత్మక శిక్షణ ద్వారా ఆవిష్కరణలను వేగ వంతం చేయడానికి ఈ ఒప్పందం తోడ్పడడమే గాక, ఔషధ శాస్త్రాలలో అద్భుతమైన పురోగతిని పెంపొందించడానికి సాయపడనుంది. ఈ అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్, ఇతర అధ్యాపకులు హాజరు కాగా, పరిశ్రమ ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్ తళ్లూరి, డాక్టర్ సంజయ్ మెహతా, డాక్టర్ శరణబసప్ప, డాక్టర్ నందన్ కుమార్ తదితరులు ప్రాతినిధ్యం వహించారు. కాగా, ఈ కార్యక్రమాన్ని గీతం ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ సమన్వయం చేశారు. ఈ వ్యూహాత్మక అవగాహనా ఒప్పందాలు, విద్యాపరిశ్రమలను అనుసంధానించడానికి, శాస్త్రీయ నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందించే వాతావరణం, వ్యవస్థను సృష్టించడానికి గీతం నిబద్ధతకు నిదర్శనం. మౌలిక సదుపాయాల మద్దతు, పరిశోధన సౌకర్యాలు, సహకార శిక్షణ అవకాశాలను సులభతరం చేయడం ద్వారా గీతం, దాని పరిశ్రమ భాగస్వాములు ఔషధాలు, రసాయన శాస్త్రాలలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించే ప్రభావవంతమైన పరిశోధనలను చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**కొమురవెల్లి, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన కానుగుల శ్రీకాంత్‌కు రూ.48 వేలు, సార్ల బాలకృష్ణ రూ.10 వేలు, యాదయ్యకు రూ.16 వేలు,పంజాల పుష్పకు రూ.59 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం లబ్దిదారులకు పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సిలువేరు సిద్దప్ప, తలారి కీర్తన కిషన్, ముత్యం నర్సింహులు, గొల్లపల్లి కిష్టయ్య, కొండ శ్రీధర్, పోతు గంటి కొమురవెల్లి, అన్నబోయిన రవీందర్, మచందర్, గజ్జె వెంకటేష్, దాసరి బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ

**పూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

పూడూరు మండలంపరిధిలోని సోమన్‌గుర్తిగ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఆంజనేయ(హనుమాన్) దేవాలయంలో విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 17వ తేదీనుండి 19వతేదివరకు కొనసాగుతాయని ఆలయ కమిటీసభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జ్యోషి వెంకటాచారిపంతులు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయంలో శ్రీఆంజనేయ స్వామి విగ్రహం, గణపతి, శివలింగము, నవగ్రహ, ధ్వజస్తంభం, నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠకార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈనెల 17వతేది సోమవారం గణపతిపూజ, పుణ్యఃవచనము, పంచగవ్యప్రాశన, అఖండ దీపారాధన, ఋత్విక్వరుణ, యాగశాలప్రవేశము, నవగ్రహ యోగిని వాస్తు, క్షేత్రపాల, సర్వతోభద్ర మండలకార్యక్రమాలు, 18వతేది మంగళ వారం ఆవహిత దేవతా హవనములు, ధ్యాన, పుష్పశయన, అధివాస ములు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 19వతేది బుధవారం ఉదయం 8 గంటల 21నిమిషాలకు స్వాతినక్షత్రమునందు యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఇట్టి కార్యక్రమాలకు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

గిరిజనుల ఆరాధ్యదైవం సద్గురు సంత్‌సేవాలాల్‌మహరాజ్ 286వ జయంతి వేడుకలలోభాగంగా మండలపరిధిలోని బోట్లవాణితాండలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రత్యేకపూజలో పాల్గొన్నారు. మండలవ్యాప్తంగా ఆధ్యాత్మికవేత్త,సంఘసేవకులు సేవాలాల్ మహరాజ్ జయంతివేడుకలను గిరిజనులు ప్రతి గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకపూజల అనంతరం వివిధగ్రామాల నుండి వాహనాలపై బంజారాల ఆటపాటలతో నృత్యాలు చేసుకుంటూ ర్యాలీగా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న బంజార భవనానికి బయలుదేరి వెళ్ళారు. కార్యక్రమంలో మండలనాయకులు నెహ్రూనాయక్, సోమనాథ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవిగౌడ్, నారాయణరెడ్డి, నరేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, మధు యాదవ్, లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి పల్లకి సేవ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

షాద్‌నగర్ మున్సిపాలిటీపరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనబృందం ఆధ్వర్యంలో స్వామివారికి పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సునీల్‌పంతులు ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణ, ప్రమోద్‌లు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. భజనబృందం సభ్యుడు రఘుగౌడ్ జన్మదినం సందర్భంగా ఆలయ ఆవరణలో శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దేవాలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, జి.వసంతరావు, రఘునందన్‌రెడ్డి, కిషన్‌నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణచారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్‌గౌడ్, పద్మ వెంకటేష్, గోరియానాయక్, కొత్త సత్తయ్యగౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, రవీందర్, మాజీ వార్డుసభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజనబృందం, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యాలాల ఎంఈవోగా రమేష్

**యాలాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

యాలాల మండల విద్యాధికారిగా రమేష్ నియమితులైనారు. జుంటుపల్లి గెజిటెట్ హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తు న్న ఆయనకు పదోన్నతిలభించింది. శనివారం పిఆర్‌టియు ఉపాధ్యాయు లు ఘనంగా సత్కరించారు. బషీరాబాద్ ఎంఈవోగా డి.రాములు నియమి తులైనారు. ఉపాధ్యాయ సంఘం నేతలు వెంకట్‌రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, యు. వెంకట్‌రెడ్డి, కృష్ణరెడ్డి, రాములు, విజయ్‌కుమార్, మహేష్, కృష్ణయ్య, రామ్ నర్సింహారెడ్డి, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి , పరమేష్, తదితరులు ఉన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న గిరిజనుల దృశ్యం

## బంజారా భవన్‌కు స్థలం కేటాయించండి

**ఝరాసంగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కు గిరిజనులు వినతిపత్రం అందచేశారు. ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం సైతం కేటాంచాలన్నారు. విగ్రహావిష్కరణకు, బంజారా భవన్ నిర్మాణానికి స్థలాల కేటాయింపుకు ఉన్నతాధికారులతో చర్చించి స్థలాలను కేటాయించాలని మండల పరిధిలోని చిలేపల్లితండా, బోజ్యానాయక్‌తండా, ఉర్యానాయక్ తండా, టోప్యానాయక్ తండా, రాంచందర్ నాయక్ తండా వాసులు తహసీల్దార్‌కు వినత పత్రం అందచేశారు.

**ఝరాసంగంలో గిరిజనుల భారీ ర్యాలీ...**

ఝరాసంగంలో సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని హనుమాన్ ఆలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.

## డిసిసిబి సేవలను సద్వినియోగం చేసుకోండి : మేనేజర్

**సిర్గాపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** డిసిసిబి బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ దీపర్‌కుమార్ సూచించారు. శనివారం అంతర్గాం గ్రామంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ లావాదేవీలు, ఫిక్స్‌డిపాజిట్లు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలపై రైతులకు బ్యాంక్ మేనేజర్ అవగాహన కల్పించారు. బ్యాంక్ ద్వార అందుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి కొత్త రుణాలను అధికంగా అందుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, రైతులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు వేయించిన వార్డు మాజీ సభ్యుడు


కందిలో బోరును డ్రిల్ చేయిస్తున్న మాజీ వార్డు సభ్యులు గౌస్

**కంది, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 4వ వార్డు మాజీ సభ్యులు గౌస్ సొంత నిధులతో ప్రజల దాహర్తి తీర్చేందుకు శనివారం బోరును డ్రిల్ చేయించారు. వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడకుండా ఉండేందుకు స్వంత నిధులతో బోరును డ్రిల్ చేయించానని గౌస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, కుమార్, జంగయ్య, మురళీధర్‌రెడ్డి, యండి గౌస్, హబీబ్ మొల్సాబ్, తయబ్, మహభూబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్‌లో శివజయంతి వేడుకలు


మాట్లాడుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఓంశాంతిలో శనివారం శివ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ ఓం శాంతి విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు.

## సిఆర్‌పి కుటుంబాలను ఆదుకోవాలి


సిఆర్‌పిలకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎస్ఎస్‌ఏ ఉద్యోగులు

**సిర్గాపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** విధినిర్వహణలో రోడ్డు ప్రమాదంలో అసువులు బాసిన సిఆర్‌పిల కుటుంబాలను ప్రభుత్వ ఆదుకోవాలని ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం సిర్గాపూర్‌లోని ఎంఆర్‌సి భవనంలో మృతిచెందిన సిఆర్‌పిలు ఎర్ర శ్రీనివాస్, రమేష్‌నాయక్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సదర్భంగా కాంగ్రెస్ చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేక ఇప్పటి వరకు 135 మంది సిఆర్‌పిలు చనిపోయారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని, హామీలను వెంటనే అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఎస్ఎస్ఏ సంఘం అధ్యక్షులు మఠం శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఆరే రవీందర్‌రావ్, సభ్యులు స్వప్న, చంద్రశేఖర్, హమ్మయ్య స్వామి, కొండాపురం వెంకటరావు, సిఆర్‌పిలు ప్రకాష్‌రావ్, శోభ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ రోడ్లకు మరమ్మతులు

### -మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో మున్సిపల్ రోడ్లకు మోక్షం దక్కుతోందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ అన్నారు. శనివారం శంకర్ మాట్లాడుతూ పట్టణంలోని సేవాలాల్ చౌక్ నుంచి పంచగామ క్రాస్‌రోడ్డు వరకు గోతులు పడిన రోడ్లపై మొరం వేయించారన్నారు. గత 11 సంవత్సరాలుగా రోడ్డు మరమ్మత్తుల్లో ఉన్న పట్టించుకునే నాథులే లేకపోవడంతో కాలినడకకు సైతం అవకాశం లేకుండా పోయేదని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని అధిక రోడ్లను సిసి రోడ్లుగా మార్చిన ఘనత ఎమ్మెల్యే సంజీవెడ్డికే దక్కుతుందని దారం శంకర్ పేర్కొన్నారు.


మున్సిపల్ రోడ్డుపై గోతులు పడిన రోడ్లపై మొరం వేస్తున్న దృశ్యం

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు


నారాయణఖేడ్‌లో సంత్‌సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్న గిరిజనులు


జహీరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బంజారాలు


సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో సేవాలాల్ జయతిని జరుపుకుంటున్న దృశ్యం


కిషన్‌నాయక్‌తండాలో సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్న గిరిజనులు


సాంప్రదాయ నృత్యాలు చేస్తున్న గిరిజన మహిళలు


మధ్వార్ తండాలో సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

పట్టణంలో శనివారం సేవాలాల్ చౌక్ వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని ఆయా తండాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో చేరుకుని జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గని సేవాలాల్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవలాల్ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ చౌహాన్, గిరిజన నాయకులు రవీందర్ నాయక్, దేవదాస్, రాజు రాథోడ్, దేవిసింగ్, రాజేష్ చౌహాన్, సంగ్రామ్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే నివాసంలో...**

పట్టణంలోని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడి స్వగృహంలో సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో పయనిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బంజార నాయకులు రామచందర్, నారాయణ, యాదవ్, కిషన్, రాజేష్‌చౌహాన్, సర్దార్, శీను, వెంకట్, తుకారాం, జైపాల్ నాయక్, పవన్, సంగ్రామ్, ఉద్యోగ గిరిజన సంఘం నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను పట్టణంలో బంజారాలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని భవాని మాత మందిరం నుంచి హౌజింగ్ బోర్డులోని బంజారా భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బంజారానగర్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్‌జెండాను ఆవిష్కరించి బంజారా భవన్‌లో భోగ్ బండార్ నిర్వహించి జండాను ఆవిష్కరించారు. గోవింద్ మహారాజ్ నేతృత్వంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాజు బానోత్, ప్రధాన కార్యదర్శి గోపాల్ బానోత్, గోవింద్ మహారాజ్, ఆర్‌డిఓ రామ్‌రెడ్డి, టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసిరామ్ రాథోడ్, కోర్టు పిపి సుభాష్‌రాథోడ్, తహసీల్దార్ రవీందర్, బంజారాభవన్ చైర్మన్ మోతీరాం రాథోడ్, శ్రీనివాస్‌నాయక్ పవార్, మాజీఎంపిటిసి సభ్యులు ప్రేమ్ సింగ్, బంజారా నాయకులు డాక్టర్ సునీల్ కుమార్, పూజారి రామ్‌శెట్టి, భీమ్‌రావ్, పాండు రాథోడ్, భీమ్రావ్ రాథోడ్, విజయ్ రాథోడ్, తుకారామ్ చౌహాన్, హీరు రాథోడ్, దేవిసింగ్ రాథోడ్, హీరు రాథోడ్, రామ్ సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సింగర్‌బొగుడ తండాలో...**

**సిర్గాపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగర్‌బొగుడ తండాలో శనివారం సంత్ సేవాలాల్ 286వ జయంతిఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ఇసి సభ్యులు అరుణ్‌రాజ్ శేరికార్, రాజపాటిల్ సిగ్రే, శివాజీ పాల్గొని ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్‌రాజ్ మాట్లాడుతూ సింగర్ గూడ తండాలో సేవాలాల్, భవాని మాత మందిర నిర్మాణానికి ఆర్థిక సహాయం అందచేస్తానన్నారు.

**సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో...**

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సంత్ సేవాలాల్‌మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పండ్లు ఫలాలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, నిర్మల, మహేందర్, మధుకర్‌రెడ్డి, వరప్రకాష్, నాగభూషణం, రాంచందర్, సచిన్, గురునాథ్, జయప్రకాష్, లక్ష్మీ, పద్మావతి, మారుతి, ఓమ్ నాథ్, శివ కుమర్, సిఆర్‌పిలు రవికుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తండాలలో...**

మండలంలోని ఆయా తండాలలో శనివారం సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సంత్‌సేవాలాల్ జండాలను ఆవిష్కరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ పద్దతులలో తొట్టెల కార్యక్రమాలు నిర్వహించారు. తండాలలో గిరిజనులు సేవాలాల్ మహారాజ్ చిత్ర పటాలతో నిర్వహించిన ఊరేగింపులు ఆకట్టుకున్నాయి.

**కిషన్ నాయక్ తండాలో...**

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా తండాలలో శనివారం సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని కిషన్ నాయక్ తండా, శామతండా, మేఘ్యతండా, కారోబరి తండాలలో గిరిజనులు జయంతి ఉత్సవాలను ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు. తండాల్లోని ఆలయాల్లో గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, రాజు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న గిరిజనుల సాంప్రదాయ నృత్యాలు**

**కంగ్టి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గిరిజన తండాల్లో శనివారం సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను గిరిజనులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. మండల పరిధిలోని రాజారామ్ తండా, ముకుంద నాయక్ తండా, చందర్ తాండ, చాప్ట తాండ, ఎడ్ల రేగడి తాండలలో గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ నిర్వహించిన ర్యాలీలు ఆకట్టుకున్నాయి. ఆయాతండాల్లోని ఆలయాల్లో గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కంగ్టిలో నిర్వహించిన ర్యాలీలో ఎస్ఐ విజయ్ పాల్గొని గిరిజనులను ఉత్సాహపరిచారు. శుక్రవారం రాత్రి నుంచి ఆలయంలో పూజలు, కీర్తనలు, భజనలు చేస్తూ జయంతి ఉత్సవాలను నేత్ర పర్వంగా జరుపుకున్నారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహాలకు, చిత్రపటాలకు, ఫ్లెక్సీలకు పూలమాలలు వేసి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి తాండ కారోబారి, నాయక్‌లుర పూజారిలు, బంజారా యూత్ నాయకులు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జరుపుకున్నారు.

**మధ్వార్ తండాలో...**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిదిలోని మధ్వార్ తండాలో శనివారం సంత సేవాలాల్ 286వ జయంతిఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భగా లయంలో పూజారి లక్ష్మణ్‌నాయక్ మంత్రాలు వల్లిస్తుండగా గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తండానాయక్ గేమ్యానాయక్, తండా కారోబారి తాన్యనాయక్, తండా వాసులు విఠల్ నాయక్, దేవులనాయక్, సర్దార్ నాయక్, నేనవత్ రవి నాయక్, వల్య శంకర్ నాయక్, తుకారం నాయక్, దేవి సింగ్ నాయక్, మోహన్, కృష్ణ, దుర్గా నాయక్, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

## కారముంగిలో స్వయం పాలన దినోత్సవం

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కారముంగి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా పి.గాయత్రి, జిల్లా విద్యాధికారిగా హెచ్.మల్లేశ్వరి, మండల విద్యాధికారిగా ఏ.అంబిక విధులు నిర్వహించారు. తమతోపాటు చదువుకునే విద్యార్థులు పాఠాలు బోధించడం ఆనందంగా ఉందని విద్యార్థులు సంబరపడ్డారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలలు బలోపేతం

### ఎంఈఓ బచ్చలి సత్తయ్య

**కొండపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

ప్రజల భాగస్వామ్యంతోపాటు ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రభుత్వ పాఠశాలలు పటిష్టమవుతా యని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. శనివారం కుకు నూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా అన్ని వసతులు, విద్యా బోధన జరుగుతుందన్నారు. పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలోనే వారి పిల్లల సామర్థ్యన్ని పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పరీక్ష విధానంపై పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. అయన వెంట సిఆర్‌పి సంతోష్, ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజ్‌బహదూర్, పిఎస్ పాఠశాల హెచ్ఎం చిల రవి, ఉపాధ్యాయులు రామకృష్ణరెడ్డి, మాధురి తదితరులు పాల్గొన్నారు.


సిఆర్‌పిలకు నివాళులర్పిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

## సిఆర్‌పిలకు ఘన నివాళులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చేగుంట మండలం జిల్లా పరిషత్ ముక్కరాజిపేట కాంప్లెక్స్‌లో విధులు నిర్వహిస్తున్న సిఆర్‌పిలు డి రమేష్, ఎర్ర శ్రీనివాస్‌లు ఎంఆర్‌సి కార్యాలయానికి ద్విచక్ర వహనంలపై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై కానరానిలోకాలకు చేరిపోవడంతో శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎంఆర్‌సి కార్యాలయంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు రమేష్, శ్రీనివాస్ చిత్ర పటాలకు నివాళులు అర్పించి రెండునిమిషాలు మౌనం పాటించారు. విధి నిర్వాహణలో మృతి చెందిన సిఆర్‌పి కుటుంబాలకు ప్రభుత్వం 20 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ రవి, కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, సిఆర్‌పిలు రవీందర్, గోపాల్, విశ్వనాథం, రాజు, మానిక్, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం అందజేత

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మనుక చంద్రయ్య కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ శనివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సందబోయిన పర్శరాం, కోరిమి రాజు, పాకాల భూపతిరెడ్డి, బత్తిని గణేష్, మిట్టపల్లి కనకరాజు, నక్క రాజు, లెంకలపల్లి భాస్కర్, మహేష్, మల్కా మహేందర్‌రెడ్డి, బంక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్‌లో పశువైద్య శిబిరం

**ఝరాసంగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండలపరిధిలోని సిద్దాపూర్‌లో శివారం పశుగణాభివృద్ధిసంస్థ, పశుసంవర్ధక శాఖ, డిఇఎస్, కృషి విజ్ఞాన కేంద్రం, సియంఎఫ్‌జి బ్యాంక్‌ల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి చేరుకున్న పశువులకు ఝరాసంగం పశువైద్య శాఖ డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో పశువులకు చికిత్సలు అందచేశారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్ధక శాస్త్రవేత్త డాక్టర్ కైలాస్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంచుకునేందుకు పోషక విలువలుగల మేత, దాణా, మినరల్ మిక్సర్‌లను పశువులకు అందించాలన్నారు. శిబిరానికి చేరుకున్న పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ, ఫ్ఎంఫ్, యండిడి సన్న జీవులకు షిప్ పాక్స్ వ్యాక్సినేలు చేశారు. ఈసందర్భంగా పాడి రైతులకు మినరల్ మిక్సర్‌ను పంపిణి చేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ అర్జునయ్య, ఒఎస్ కృష్ణ, బాగప్ప, శివకుమార్, గోపాలమిత్రలు అశోక్, రమేష్, శ్రీకాంత్, పాడి రైతులు, మాజీ సర్పంచ్‌లు సంగారెడ్డి, విశ్వనాథ్, స్యంఎఫ్‌జి బ్యాంక్ బాధ్యులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా దూస రాములు

**బషీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

బషీరాబాద్ మండల విద్యాధికారిగా దూస రాములు శనివారం బాధ్యతలు స్వీకరించినట్లు పిఆర్‌టియుటిఎస్ మండలాధ్యక్షులు నర్సింహరెడ్డి తెలిపారు. నూతనంగా నియమితులైన విద్యాధికారికి పిఆర్‌టియుటిఎస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నర్సింహరెడ్డి మాట్లాడుతూ దూస రాములు ఆర్‌జెడి ఉత్తర్వులమేరకు బషీరాబాద్ మండల విద్యాధికారిగా శనివారం బాధ్యతలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**శివ్వంపేట, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన పెద్ద గొల్ల శివులు భాగ్యమ్మ దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పుస్తె మట్టలు అందజేశారు. వివాహానికి పుస్తె మట్టలు అందజేసిన మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తాకు మాజీ సర్పంచ్ అనిత రాజశేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కమ్మరి వెంకటేష్, నాయకులు డీలర్ శేఖర్, భూమయ్య, రాజు, భాస్కర్, యాదగిరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగిలో కుక్క కాటేసిన బాలుడికి చికిత్స

### హాస్పిటల్ పంపిన తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్

**పటాన్ చెరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ముత్తంగి గ్రామ పరిధిలో న్యూ టౌన్ కాలనీలో నివసించి కంరుద్దీన్ అనే వ్యక్తి ఐదేళ్ల కుమారుడిని కుక్కలు కరిచిన సంఘటనపై శనివారం తెల్లాపూర్ కమిషనర్ సంగారెడ్డి విచారణ చేశారు. కుక్క కాటు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఐదు కుక్కలు దాడి చేసి తమ పిల్లవాడికి తీవ్రంగా గాయాలు చేశాయని వారు తెలిపారు. అంగన్వాడి స్కూల్లో పనిచేసే మరో బాలుడిని సైతం అదే రోజు కుక్కలు కరిచాయని అంగన్వాడి కేంద్రం టీచర్లు కూడా ఫిర్యాదు చేయడం గమనార్హం. స్పందించిన కమిషనర్ సంగారెడ్డి బాలుడికి మెరుగైన చికిత్స అందించేందుకు నారాయణగూడలోని రేబిస్ చికిత్స అందించే సర్కారు ప్రత్యేక దవాఖానాకు బాలుడిని పంపించారు. న్యూటౌన్ కాలనీలో ఉన్న కుక్కలను తీసుకెళ్లి వ్యాక్సినేషన్ చేయిస్తామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. ముత్తంగిలో కొద్దిరోజుల క్రితం కూడా కుక్కలను పట్టుకొని వ్యాక్సినేషన్ చేయించినట్టు ఆయన వివరించారు. కరిచిన కుక్కలపై నెల రోజులపాటు నిఘా పెడుతున్నామని పేర్కొన్నారు.


కుక్క కరిచిన ఘటనపై వివరాలు తెలుసుకుంటున్న తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి

# మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా రావడం హర్షణీయం

### యూత్ కాంగ్రెష్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి


మాట్లాడుతున్న తూంకుంట ఆంక్షరెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**

కష్టించే మనస్తత్వం కలిగిన మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రానికి ఇన్‌చార్జ్‌గా రావడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అదృష్టమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి నివాసంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మీనాక్షి నటరాజన్ కార్యకర్తల కష్టానికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. రాష్ట్రంలో రాహుల్‌గాంధీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమెతో కలిసి తాను పాద యాత్ర చేసినట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతుండగా అమలుచేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తనతో పాటు కార్యకర్తలపై ఉందని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో సిఎం రేవంత్‌రెడ్డి ఒకే విడతలో రైతులకు రుణమాఫీ చేశారని, ఇందిరమ్మ ఇంటి పేరుతో రూ.5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సిఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడం సాహసోపేత నిర్ణయమన్నారు. అంతేకాకుండా వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడంతో పాటు ఏ వర్గానికి అన్యాయం జరగనివ్వమని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్జర్, జంగం రమేష్‌గౌడ్, దప్పు గణేష్, శ్రావణ్‌కుమార్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.